

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 26 జనవరి 2026 పేజీలు 8

# ఉమ్మడి జిల్లాలో మున్సిపోల్ 'రాజకీయ' వేడి

**ఎన్నికల ముందే ఢీ అంటే ఢీ అంటున్న ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు**
**డబ్బుంటే ఎన్నికల బరిలో నిలవాలి అంటున్న రాజకీయ నాయకులు**
**అధికార కాంగ్రెస్ సహా ప్రధాన పార్టీలది డబ్బు యావే**



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మున్సిపల్ పోరుకు షెడ్యూల్ విడుదల కాకముందే ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజకీయ వేడి పెరిగింది. మున్సిపాలిటీల పరిధిలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నేతలు తమదే అధికారం అంటూ పోటీ పడుతున్నారు. ఎత్తులకు పై ఎత్తులు వేస్తూనే పార్టీ నేతలను తమ పార్టీలో చేర్చుకుంటున్నారు. అభివృద్ధి ఎజెండాతో కాంగ్రెస్ ముందుకు పోతుండగా... హామీలు నెరవేర్చలేదని రెండేళ్ల కాలంలో ఏవి పనులు చేపట్టలేదని ఆరోపిస్తూ టిఆర్ఎస్, బిజెపి పార్టీలు పోరుకు సిద్ధమవుతున్నాయి. మున్సిపల్ ఎన్నికల వేళ ఆయా నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేల మధ్యన ఆరోపణలు, ప్రత్య ఆరోపణలు కొనసాగుతున్నాయి. మున్సిపల్ చైర్మన్, కార్పొరేషన్ మేయర్ ఎన్నికలు విచిత్రంగా మారనున్నాయి. అన్ని రాజకీయ పార్టీలు డబ్బుకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తుంది. ఎంత లేదన్నా 30 నుండి 40 లక్షల రూపాయలు రెడీగా ఉంటేనే ఎన్నికల బరిలో నిలవాలని చెప్తుండడంతో పోటీ చేయాలని చెప్తుండడంతో పోటీ చేయాలని భావిస్తున్న ఆశావాహుల పరిస్థితి కక్కలేక మింగలేక అన్నట్లు అయిపోయింది. పార్టీ పండు వచ్చిన రాకున్నా కనీసం ఉండవలసిన బడ్జెట్ ఉండి తీరాల్సిందేనని ముఖం మీద చెప్తున్నట్లు తెలుస్తుంది. రాజకీయ పార్టీల డబ్బు గోల, యావ ఎలా ఉందనేది అర్థం చేసుకోవచ్చు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలే కాదు అధికార కాంగ్రెస్ పరిస్థితి ఇలాగే ఉంది. ఓ రాజకీయ పార్టీ అయితే 10 లక్షల రూపాయలు డిపాజిట్ చేయాలని ముఖం మీద చెప్పేస్తుండడం తాజా రాజకీయ పరిణామాలకు అద్దం పడుతుంది. మున్సిపల్ ఎన్నికల వేళ ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మంత్రుల మధ్యన ఆరోపణలు, ప్రత్య ఆరోపణలు కొనసాగుతున్నాయి. టికెట్ ఆశిస్తున్న నేతలు ఒక పార్టీ నుంచి మరొక పార్టీకి జంపు చేస్తున్నారు. చైర్మన్లు, కౌన్సిలర్లను ఎక్కువ సంఖ్యలో గెలిపించుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ రాకముందే అధికార ప్రతిపక్ష నాయకుల మధ్యన ప్రధాన పోటీ నెలకొంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో చైర్మన్ లను, కౌన్సిలర్ల తో పాటు నల్గొండ మేయర్ స్థానాన్ని గెలిపించుకునేందుకు ప్రయత్నాలు పెద్ద ఎత్తున చేస్తున్నారు. నల్గొండ నగరపాలక సంస్థ మేయర్ గా ఎలాగైనా కాంగ్రెస్ అభ్యర్థులు గెలిపించుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. నల్గొండ మేయర్ తో పాటు 48 మంది కార్పొరేట్ల ను గెలిపించుకొని తీరుతామని పేర్కొంటుండగా తాము చేసిన అభివృద్ధిని చూసి గెలిపిస్తారని బిఆర్ఎస్ (మిగతావార్త 2వ పేజీలో)


# ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలి

**కొత్త ఓటర్ల నమోదు అవగాహన కొరకు ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నాం**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం-6 ద్వారా ఓటు నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఆదివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల దినోత్సవాన్ని ఓటర్లలో అవగాహన కల్పించడానికీ, ఎన్నికల ప్రక్రియలో సమాచారంతో కూడిన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి జరుపుకుంటామని, భారతదేశం లాంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాం గం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకొని మంచి పరిపాలన దక్షత గల నాయకుడిని ఎన్నుకొని ఓటుకు ఉన్న గౌరవాన్ని కాపాడాలని, కొత్తగా ఓటు హక్కు వినియోగించుకునే యువత లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జ్యుడీషియల్ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని అలాగే చట్టసభలైన పార్లమెంటు, రాజ్యసభ, అసెంబ్లీ, (మిగతావార్త 2వ పేజీలో)

# జిల్లా కలెక్టర్ హనుమంత రావుకి రాష్ట్రస్థాయి ఉత్తమ ఎన్నికల పురస్కారం




**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
బెస్ట్ ఎలక్టరల్ ప్రాక్టీస్ అవార్డు విభాగంలో అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది రాష్ట్రస్థాయి లో ఉత్తమ జిల్లా పురస్కారాన్ని రవీంద్రభారతిలో గవర్నర్ చేతుల మీదుగా అందుకున్న జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి హనుమంత రావు 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025 సంవత్సరానికి గాను ఎన్నికల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారుల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి శనివారం ప్రకటించారు ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం పట్ల జిల్లా అధికారులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించిన ఎన్నికల అధికారులు, సిబ్బంది, ఎన్నికల నిర్వహణ లో భాగస్వామ్యం అయిన ప్రతీ ఒక్క అధికారికి కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. సమిష్టి కృషి వల్లనే మన జిల్లా కి ఈ అవార్డు దక్కిందని తెలిపారు.

# ఓటు హక్కు శక్తివంతమైన ఆయుధం

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
ఓటు హక్కుశక్తివంతమైన ఆయుధమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేకకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు వినియోగించుకోవడంలో నిర్లక్ష్యం వహించవద్దని, ప్రతిఓటరు చైతన్యం కావాలన్నారు. దేశంలో యంగ్ ఇండి యన్స్ ను చైతన్యం చేసేందుకు వివిధారకాల ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవలి గ్రామ పంచాయతీ ఎన్నికలలో జిల్లాలో 80 శాతం ఓటర్లు ఓటు వేశారని, అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్ లో 60 శాతం ఓటర్లు మాత్రమే ఓట్లు వేశారన్నారు. మహిళా ఓటర్ల శాతం ఎక్కువగా ఉందని, గ్రామీణ ఓటర్లు ఎక్కువగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని, పట్టణ ఓటర్లు మాత్రం ఓటు వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఓటు మన కున్న అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రజల అభిప్రాయాలు పాలనలో ప్రతిఫలించే మార్గం ఓటే అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు భాగ




స్వామి అని కలెక్టర్ స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు పూర్తయిన యువత తప్పనిసరిగా ఓటరు గా నమోదై ఎన్నికలలో బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో గ్రామస్థాయిలో ని ప్రతి ఓటరు ను నమోదు చేసి ఎస్ఐఆర్74 శాతంపూర్తిచేసినందుకు జాతీయ స్థా యిలో అవార్డు రావడం పట్ల ఈఆర్వోలను, బిఎల్ఓ లను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ 18 సంవత్సరాలు నిండి కొత్తగా ఓటు హక్కును పొందిన 5 గురికి ఓటరు గుర్తింపు కార్డులు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన వారందరి చేత జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు ఓటర్లనుచైతన్య పరచ డానికి ఉద్దేశించి జిల్లా విద్యా శాఖ అధి కారి కార్యా లయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు "సండే సైకిల్" అనే నినాదంతో ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తూ జాతీ య ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటరు అవగా హనతో పాటు, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నఉద్దేశంతో సైకిల్ ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, ఈ ఆర్వోలు, బిఎల్ఓలు, ర్యాలీలో పాల్గొన్నారు.

# రూ.2200 కోట్లతో మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులు

## ట్రాక్టర్ తో మున్సిపాలిటీ వార్డులు తిరిగిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్ః**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. నల్గొండను అభివృద్ధి చేసింది తానేనని,చేసేది తానేనని చెప్పారు.పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని స్పష్టం చేశారు.10 ఏళ్లలో టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు.ఆ పార్టీని ప్రజలు ఎప్పుడో బొంద పెట్టారని ఎద్దేవా చేశారు.నల్గొండ మున్సిపాలిటీలో రూ.2వేల,200 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కార్పొరేషన్ అయితే మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.అన్ని డివిజన్లలో సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దుతానని చెప్పారు.ఈ



కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంఏ హాఫీజ్ ఖాన్,నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో మున్సిపోల్ 'రాజకీయ' వేడి

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మిర్యాలగూడ చైర్మన్ తో పాటు 48 వార్డులు, హాలియా చైర్మన్ 12 వార్డులు, నందికొండ చైర్మన్ 12 వార్డులు, దేవరకొండ చైర్మన్, 20 వార్డులు, చండూర్ చైర్మన్ తో పాటు పది వార్డులు, నకిరేకల్ చైర్మన్ తో పాటు 20 మంది కౌన్సిలర్లను గెలిపించుకునేందుకు ఆయా పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. సూర్యాపేట చైర్మన్‌తో పాటు 48 కౌన్సిలర్లను, తిరుమలగిరి చైర్మన్ 15 కౌన్సిలర్లను, కోదాడ చైర్మన్ 35 కౌన్సిలర్లు, హుజూర్నగర్ చైర్మన్, 28 కౌన్సిలర్లు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ 15 వార్డులు, భువనగిరి చైర్మన్, 35 మంది కౌన్సిలర్లు, ఆలేరు, చైర్మన్ 12 వార్డులు, మోత్కూర్, చైర్మన్ 12 వార్డులు, యాదగిరిగుట్ట చైర్మన్ తో పాటు12 వార్డులు, భూదాన్ పోచంపల్లి చైర్మన్ 13 మంది కౌన్సిలర్లు, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ 20వార్డు కౌన్సిలర్లను గెలిపించుకునేం దుకుఅభ్యర్థుల ఎంపికకు తీవ్ర కసరతులు చేస్తున్నారు. ఏదేమైనాప్పటికీ త్వం'లో వచ్చే షెడ్యూల్ ప్రకటన లోపు గానే అభ్యర్థుల ఎంపిక చేయాలని అధికార కాంగ్రెస్ టిఆర్ఎస్, బిజెపిపార్టీలు తీవ్ర ప్రయత్నాలను చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండజిల్లాపై పట్టుసాధించేందుకు కాంగ్రెస్‌నేతలుతీవ్రంగాకృషి చేస్తున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని రహీంఖాన్ గ్రామానికి చెందిన గోలను కొండ నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఆదివారం సర్పంచ్ నవ్వ శృతి అరవింద్ తన వంతు సహాయంగా 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల రామారావు గౌడ్ చేతుల మీదుగా మృతురాలి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, గ్రామ ఉపసర్పంచ్ మంచాల ప్రభాకర్,వార్డు సభ్యులు ఎలిమినేటి శంకర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రాపాక జంగయ్య యాదవ్, నాయకులు అల్వాల కాటమయ్య గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ఎలిమినేటి సుమన్ రెడ్డి, దండెబోయిన స్వామి యాదవ్, తుమ్మేటి బాలకృష్ణ యాదవ్,మారబోయిన సురేష్, దరవత్ నర్సింహా నాయాక్ పంజాల వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు..



**కట్టంగూర్ మేజర్ న్యూస్ః** కట్టంగూరు మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నపురికి చెందిన పాదర్ కనుమూరి నిరంజన్ 25 ఏళ్లుగా వివిధ దేశాల్లో, ప్రాంతాల్లో క్రైస్తవ మత గురువుగా సేవలందిస్తున్న సందర్భంగా రజిత జూబ్లి వేడుకలు చిన్నపురిలోని చర్చిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన మతగురువులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నిరంజన్ ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నల్గొండ మేత్రాసన పీఠాధిపతులు కరణం థమన్ కుమార్, విచారణ గురువులు పాదర్ లీనో, గోరంట్ల జయరాజు, కిశోర్, జీవన్, స్థానికులు కొంక ఆంథోని, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

లెజిస్లేటివ్ కౌన్సిల్ వంటిపై కూడా అవగాహన కలిగి ఉండాలని, గ్రామ పంచాయతీలు జడ్పిటిసి, ఎంపీటీసీ మున్సిపాలిటీ సభ్యుల విధులు అవగాహన చేసువాలని, కొత్త తరం ఆలోచన చేయాలని దేశం యొక్క భవితవ్యం మీ చేతిలో ఉన్నదని, ఏదో పండుగ లాగా ఓటు హక్కు వినియోగించుకో కూడదని అసలు ఓటు ఎందుకు వేస్తున్నామో ఆలోచించాలని, ఓటు హక్కు ఉన్న ప్రతివారు రాబోయే తరాలకు ఓటు విలువ తెలియజేయాలని " ప్రతిజ్ఞ చేయించారు.

ఓటర్ల ప్రతిజ్ఞ..భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు చేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేసున్నామన్నారు. అదనపు కలెక్టర్ కె సీతా రామారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు ముఖ్యమైనదని, బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైనదని అలాంటి ఓటును స్వార్థ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయకూడదని అన్నారు.అంతకు ముందు సూర్యాపేట ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్, జిల్లా అధికారులు, సిబ్బంది స్కూల్, కాలేజీ విద్యార్థులు, ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ క్యాడట్లు మందడి ఏవిన్యూ నుండి ఓటు యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ ర్యాలిగా బయలుదేరి కలెక్టరేట్ చేరుకున్నారు.తదుపరి జిల్లా కలెక్టర్ ఫారం -6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు కోసం కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలకు ప్రశంస పత్రాలు, షీల్డ్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, డీఈఓ అశోక్, సామాజిక పర్యావరణవేత్త దుచర్ల సత్యనారాయణ, తాసిల్దార్లు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పాఠశాల, కాలేజీ విద్యార్థులు,ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ క్యాడట్లు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బ్రహ్మోత్సవాలు



**చింతపల్లి, మేజర్ న్యూస్ః** చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయంలో గతమూడు రోజులుగా బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగకమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. చివరి రోజు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరము ఒడి బియ్యం కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనంతుల .శీను , ప్రశాంతి పురి తండా సర్పంచ్ కేతావత్. శ్రీను, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంక టరెడ్డి, మాజీ జెడ్పిటిసి హరి నాయక్, గొల్లపల్లి గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ఆడపడుచులు, బంధువులు, ఉత్సవ కమిటీ ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు. సుమారు వెయ్యి మంది అన్నదాన కార్య క్రమంలో పాల్గొన్నారు. గత మూడు రోజులుగా ఉత్సవాలు గ్రామస్తుల సహ కారంతో ఘనంగా నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామ పెద్దలకు, అతిథులకు శాలువాలు, మెమెంటోలు ఇచ్చి ఘనంగా సత్కరించారు.

## సూర్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు



**తుంగతుర్తి ,మేజర్ న్యూస్ః** రథసప్తమి మహా పర్వదినం సందర్భంగాఅన్నారం గ్రామంలోని భక్తులుతుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిమ్మాపురం గ్రామములో వెలసిన శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. సూర్యభగవానునికి అర్ఘ్యాన్ని సమర్పించినారు. సూర్యనారా యణ స్వామి వారి అభిషేక మహోత్సవంలో పాల్గొని సకల జగత్తుకుశక్తి, ఆరో గ్యం, తేజస్సు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలిఅని హృదయపూర్వకంగా ప్రార్థించారు.

## యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః** ఆదివారం సెలవు రోజు కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తులరద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి..శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులుతీరారు..ఆలయంలో మొక్కు కళ్యాణములోఅధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దాదాపు ఒక గంట సమయం పట్టింది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల,సత్యనారాయణ స్వామి వ్రత మండపం,కొండక్రింద విష్ణు పుష్కరణి,కారు పార్కింగ్,బస్ స్టాండ్ లో భక్తుల సందడి నెలకొంది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని కుటుంబ సమేతంగా రేరా చైర్మన్ ఎన్. సత్యనారాయణ దర్శించుకున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మునగాల,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 2013- 14 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం రోజు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులను ఆహ్వానించి వారికి సన్మానం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ ఉద్యోగాలు చేసుకుంటూ ఉపాధ్యాయులను మర్చిపోకుండా ఇలా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కి ఆహ్వానించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం,సరుకుల పంపిణీ



భూదాన్‌పోచంపల్లి మేజర్ న్యూస్: భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని 11వ వార్డుకు చెందిన తండ కిషన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారము వారి కుటుంబాన్ని టై అండ్ డై అధ్యక్షులు కర్నాటి బాలరాజు ,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు కర్నాటి సుధారాణి పరామర్శించి వారికి బియ్యం, సరుకులు అందజేశారు.ఈ కార్య క్రమంలో కొయ్యడ నరసింహ ,గవ్వల నరసింహ ,వేముల పాండు, తండ నాగేష్,దుద్యాల రామకృష్ణ ,వనం దశరథ,మూషం శ్రీను, వేముల నరేష్ , పెంట నవీన్ పాల్గొన్నారు.

# కళ్యాణోత్సవానికి ముస్తాబైన కట్టంగూర్ లక్ష్మీనారాయణుడు

## ఐదు రోజులపాటు బ్రహ్మోత్సవాలు..పూర్తయిన ఏర్పాట్లు



**కట్టంగూర్, మేజర్ న్యూస్:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఏకైక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంగా వాసికెక్కిన కట్టంగూర్ మండల కేంద్రం లోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. తొలుత మహా లక్ష్మమ్మ ఆలయంగా ఆ తర్వాత లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంగా ఈ దేవాలయం రూపాంతరం చెందింది. తెలంగాణ ప్రాంతంలో ఎక్కడా లేనివిధంగా తెల్లటి పాల రాతితో అందంగా చెక్కిన లక్ష్మీనారాయణ స్వామి మహాలక్ష్మి అమ్మవారిల మూల విరాట్ విగ్రహాలు ఈ ఆలయ గర్భాలయంలో ముగ్ధ మనోహరంగా భక్తులను ఆకర్షిస్తాయి. ఈ పురాతన ఆలయం భక్తులు కోరిన కోరికలు తీర్చే కల్పతరువుగా పేరుగాంచింది. ఇక్కడ ఆలయాన్ని సందర్శించి తమ కోర్కెలను వేడుకుంటే లక్ష్మీనారాయణుడు కల్పతరువుగా వాటిని ఈడేర్చుతాడని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తూ స్వామి వారిని కొలుస్తుంటారు. ప్రతి ఏడాది మాఘశుద్ధ భీష్మ ఏకాదశి పర్వదినాన స్వామివారి వార్షిక కళ్యాణోత్సవాన్ని జరిపించడం ఆన వాయితీగా వస్తుంది. ఈ ఏడాది జనవరి 29వ తేదీన స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరగనుంది. ఈనెల 25 నుండి 29 వరకు ఐదు రోజులపాటు వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేలా ఆలయ కమిటీ ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇందుకోసం ఆలయానికి ఆకర్షణగా నిలిచే రంగులతో అలంకరించారు. అంతేకాకుండా విద్యుత్తు బల్బులతో ఆలయ ప్రాంగణాన్ని అంతా ముస్తాబు చేశారు. ఆలయం వద్ద రహదారిపై ఏర్పాటు చేసిన విద్యుత్తు దీపాలతో కూడిన వెంకటేశ్వర స్వామి, శివయ్య, శ్రీకృష్ణుల చిత్రాలు రాత్రిపూట ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తున్నాయి. కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామడుగు శ్రీనివాస్ శర్మ, ఆలయ చైర్మన్ ఒరుగంటి రమేష్ గుప్తాలు తెలిపారు.

**ఐదు రోజుల పాటు ఉత్సవాలు..**

25వ తేదీ నుండి వార్షిక బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. రథసప్తమి పర్వదినమైన ఆదివారం బ్రహ్మోత్సవ ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. గణపతి పూజ, పుణ్యాహవాచనం, మంట పారాదన పూజలు నిర్వహించారు. 26వ తేదీన దుర్గా సహిత రుద్ర హోమం శ్రీ లక్ష్మీ నారాయణ హోమం నిర్వహించనున్నారు. 27న లక్ష్మీ గణపతి హోమం, మన్య సుక్త హోమం, ఆంజనేయ స్వామికి ఆకు, వడమాల పూజ, 28న లక్ష్మీనారాయణ స్వామి హోమం, నవగ్రహ హోమం, పంచాయతన హోమం, ఉత్సవమూర్తులకు పంచామృ త అభిషేకాలు, కుంకుమార్చన, మంగళ స్నానాలు, 29వ తేదీ భీష్మ ఏకాదశి పర్వదినాన తృతీయ వార్షిక ఏకాదశి హోమం అనంతరం మహా పూర్ణాహుతి, ఎదుర్కోలు ఉత్సవం, మధ్యాహ్నం ఒంటిగంట 16 నిమిషాలకు అభిజిత్ లగ్న పుష్కర సుముహూర్తాన మధ్యాహ్నం ఒంటిగంట 16 నిమిషాలకు లోకకళ్యాణం కోసం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. తొలి రోజు బ్రహ్మోత్సవ అంకురార్పణ పూజలను కౌలక్ రోహిత్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ ఒరుగంటి రమేష్ ఉప, ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి సైదులు సైదమ్మ దంపతులతో పాటు గౌరవ సలహాదారులు కోమటి భాస్కర్, మీలా వేణు మాధవ్, భక్తులు గుండు రూప, దోరపల్లి పద్మ, కడవేరు కృష్ణవేణి, కోమటి సుశీలమ్మ, ఇల్లందుల మణెమ్మ, సంధ్యమ్మ, అయితగోని సునీత, దేశ భిక్షమమ్మ, మూడుదుడ్ల అండాలు, కొల్లూరి శివ, బత్తిని సత్తయ్య, సుంకరబోయిన వేణు పాల్గొన్నారు.

## ఉప్పల మైసమ్మ అమ్మ వారికి ప్రత్యేక పూజలు



చివ్వెంల, మేజర్ న్యూస్:అమ్మ వారి ఆశీస్సులు గుంజలూరు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని గుంజాలూరు గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ బొల్లి కొండ సైదులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుంజలూరు గ్రామం లో ఇటీవల లో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన లబ్ధిదారుడు మదూరి నరసింహ చారి వారి స్వగృహంలో ఉప్పల మైసమ్మ తల్లి పండుగకు గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు గారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు అనంతరం సర్పంచ్ అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి పూలు వేసి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొన కొండ పావని మహేష్, వార్డ్ నెంబర్ పెదపోలు చందన, వీరయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య గౌడ్, సీనియర్ నాయకులు తాడూరి నాగార్జున, యూత్ సభ్యులు సాయి,కొప్పు శివ గౌడ్, దారోజు వినోద్ చారి, బచ్చు రాజేష్ వర్మ,కొప్పు అంజయ్య గౌడ్, సిలివేరి రాజు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బ్యాటరీ షాపులో అగ్నిప్రమాదం..
## రూ.4 లక్షల నష్టం



మోత్కూర్, మేజర్ న్యూస్: మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో భువనగిరి రోడ్ లో గల శ్రీ మణికంఠ ఆటో ఎలక్ట్రిషన్ వర్క్స్ బ్యాటరీ సేల్స్, సర్వీసింగ్ దుకాణంలో ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంబంధించి సుమారు నాలుగు లక్షల రూపాయల నష్టం వాటిల్లింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలేగిసి పద్దట్లు ప్రాథమిక విచారణలో తెలిసింది. దుకాణ యజమాని ఏనుగు లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం దుకాణం మూసి ఉండగా లోపల నుంచి దట్టమైన పొగలు బయటికి రావడం గమనించిన ఇంటి యజమాని రామ నర్సింహారెడ్డి, స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక కేంద్రమునకు సమాచారం అందించినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. బ్యాటరీల కారణంగా మంటలు వేగంగా వ్యాపించడంతో ఫైర్ సిబ్బంది అరగంట శ్రమించి షటర్లను ఓపెన్ చేసి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. దుకాణంలో ఉన్న బ్యాటరీలు, వైర్లు,రిపేర్లకు సంబంధించిన పరికరాలు పూర్తిగా దగ్ధమై సుమారు నాలుగు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు లింగారెడ్డి తెలిపారు. సకాలంలో స్పందించకపోతే ప్రమాదం మరింత తీవ్రమయ్యే పరిస్థితి ఉండేది.

## మనిషి ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలం



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మనిషి జీవిత కాలంలోకోరుకునేవి ఆరోగ్యం, ఆర్థికం, ఆనందమని మనిషి జీవితంలో ఆరోగ్యంగా ఉంటేనే తాను అనుకున్నది సాధించగలరని ప్రకృతి వైద్య సలహాదారులు అప్పారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్ డామ్ గ్రామర్ హైస్కూల్లో నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ అనేది రెండు రకాలుగా ఉంటాయని ఒకటి వ్యాపార సైన్స్ సహజ సైన్స్ అని విజ్ఞానం అనేది ప్రకృతిని నాశనము చేయడం కాకుండా ప్రకృతిని కాపాడే విధంగా ఉండాలని అన్నారు. జీవనా ధారం, ప్రాణాధారం గాలి,నీరు,ఆహారం కలుషితం కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని వారు సూచించారు. వ్యవసాయం,శాస్త్ర సాంకేతికత,ఆరోగ్యం తెలంగాణ సంస్కృతి, జానపద కళలు తదితర అంశాలపై విద్యార్థుల చేత ప్రాక్టికల్ గా సైన్స్ ఫెయిర్ లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కిడ్స్ కింగ్ డామ్ గ్రామర్ హై స్కూల్ యజమాన్యాన్ని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కె.వి మధుసూదన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత క్రీడలలో రాణించాలి
### మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్:** యువత క్రీడలలో రాణించాలని, క్రీడల వల్ల శరీర దృఢత్వం పెంపొందుతుంది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం కొండమల్లెపల్లి మండలం గౌరికుంట తండాలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువత అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. నియోజకవర్గంలోని క్రీడాకారులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరీ కుంట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ రమావత్ దీప్ల నాయక్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తులసిరామ్, ఇస్లావత్ అభిషేక్ నాయక్, గుండెబోయిన లింగం యాదవ్, పంది హరికృష్ణ,శివ, శ్రీరాములు,క్రీడాకారులు,పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం




మర్రిగూడ, మేజర్ న్యూస్: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు మండల మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఆయన ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మండల వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. నూతన ఓటర్లకు స్వాగతం పలుకుతూ 40 సంవత్సరాలుగా ఓటు వేస్తున్న ఓటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పాండురంగారెడ్డి, సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు, సీనియర్ అసిస్టెంట్ శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో వాహనాల తనిఖీ



**రాజపేట,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎస్సీ కాంప్లెక్స్ చౌరస్తాలో వాహనాలను ఏఎస్ఐ ప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ప్రకాష్ మాట్లాడుతూ.. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని, అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నెంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డుపై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యాదయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు విలువైన ఆయుధం



**సంస్థాన్ నారాయణపురం, మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైన ఆయుధమని నారాయణపురం మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నా రు. ఆదివారం నారాయణపురం మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు, పాలకులను మార్చు చేసే శక్తి ఓటుకుంది. అటువంటి విలువైన ఓటును వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అర్హులైన వారంతా ఓటర్లుగా నమోదు కావాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందన్నారు. 1950లో భారత ఎన్నికల సంఘం స్థాపించిన రోజును గుర్తుచేసుకుంటూ ఏటా జనవరి 25న ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఎన్ని కల్లో ఓటర్లను భాగస్వామ్యం చేయడం, ఓటింగ్? ప్రాముఖ్యత తెలియజేయడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జానయ్య, జిపిఓ లు వెంకటేశం, పుండరీకం, శ్రీనివాసులు, రాధ, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పుణ్య దంపతుల జోలికొస్తే రాజకీయంగా పూడ్చిపెడతాం





**మల్లయ్య యాదవ్ పై ముప్పేట అగ్ర జ్వాలలు.**
**బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్**
**రాజకీయాల్లో హుందాగా ఉండాలని హితవు**
**కర్ణ రాజేష్ మృతి కి కారణం మల్లయ్య యాదవ్**
**మల్లయ్య పై క్రిమినల్ కేసు పెడతాం**
**ఎమ్మెల్యేగా నీవు ఉన్నప్పుడే షాడో ఎమ్మెల్యేలు ప్రజలను పీల్చుకుతిన్నారు**
**మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా**
**మండల కేంద్రాలలో కాంగ్రెస్ నిరసనలు**
**నియోజకవర్గ వ్యాప్తంగా మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మలు దగ్ధం**

**కోదాడ, మేజర్ న్యూస్:** రాష్ట్రమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తంరెడ్డి లపై శనివారం కోదాడలో జరిగిన బారాస నిరసన ర్యాలీలో బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం మల్లయ్య యాదవ్ పై కాంగ్రెస్ శ్రేణులు ముప్పేట నిరసన ఆగ్రహ జ్వాలలు వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు పిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ మల్లయ్య ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలలో చేయని అవినీతి,అక్రమాలు లేవని అందుకే 24 ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారని అన్నారు. మా మంత్రి,ఎమ్మెల్యే పై హద్దు మీరి మాట్లాడితే బాగోదని హెచ్చరించారు. కర్ల రాజేష్ మృతి చెందాక ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి పరామర్శించారని,కుటుంబ సభ్యుల కోరిక మేరకే ఎమ్మెల్యే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇందిరమ్మ ఇల్లు ఇస్తామనిహామీ ఇచ్చినవిషయాన్ని గుర్తు చేశారు. మల్లయ్య యాదవ్ పై క్రిమినల్ కేసు పెడతామని అన్నారు. షాడో ఎమ్మెల్యేలు నీవు ఎమ్మెల్యేగా ఉన్న ఐదు సంవత్సరాలలో ప్రజలను పిక్క తిన్నారని అన్నారు. గిరిజన పోలీస్ అధికారి శంకర్ నాయక్ నా బూట్లు నాకిన వాడని అన్న మాటలపై జాతీ య మానవ హక్కుల కమిషన్ కు మల్లయ్య అన్న మాటల వీడియోలను పరిశీలించి కేసు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు మాట్లాడుతూ మల్లయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కరెంట్ షాక్ తో దళిత యువకుడు చనిపోతే ఆ కుటుంబాన్ని ఆదుకున్నావా అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న సీఐ వచ్చాకనే కోదాడ పట్టణంలో గంజాయి అరికట్టడం జరిగిందని అన్నారు. మరోసారి మా నాయకులు మంత్రి ఉత్తం, ఎమ్మెల్యే పద్మావతిల జోలికి వస్తే ఇల్లు ముట్టడించి తరిమి కొడతామని హెచ్చరించారు. గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి పదవి పోతుందని,తన భవిష్యత్తు ప్రశ్నార్థక అవుతుందని డ్రామాలాడుతున్నా డు అని విమర్శించారు. చింతలపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మల్లయ్య యాదవ్ పోలీసులను ఉపయోగించుకున్నంతగా రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే కూడా ఉపయోగించుకోలేదని అన్నారు. పర్వతాల లాంటి ఉత్తం, పద్మావతమ్మ లను ఢీకొట్టాలనుకుంటే బద్దలై పోతావని, అభివృద్ధి ప్రదాతలు, పుణ్య దంపతుల జోలికొస్తే భస్మమైపోతావని హెచ్చరించారు. అభివృద్ధి మీద సంక్షేమ పథకాలను మీద మాట్లాడి, వ్యక్తిగత విమర్శలు మానుకొని హుందాగా ఉండాలని అన్నారు. కర్ల రాజేష్ మృతికి అసలు కారకుడు మల్లయ్య యాదవ్ అని, ప్రభుత్వ నుండి పేదలకు వచ్చిన సీఎంఆర్ చెక్కులలో కుంభకోణశీ మీ అనుచరుల చేత చేయించింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. మా నాయకులు జాతీయస్థాయి నాయకులని,నీవు గల్లి నాయకుడు అని విమర్శించారు. మాజీ కౌన్సిలర్లు దళిత నాయకులు కాంపాటి శ్రీను, గంధం యాదగిరి మాట్లాడుతూ కర్ల రాజేష్ మృతి విషయంలో మేమందరము వెళ్లి కుటుంబానికి సానుభూతి తెలిపామని, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలు ఆదుకుంటామని హామీ ఇచ్చారని, మృతికి కారకులైన చర్యలు తీసుకోవాలని మంద కృష్ణ మాదిగ చేపట్టిన ఉద్యమంలో ఉనికి కోసం మధ్యలో దూరి సానుభూతి డ్రామాలు ఆడుతున్నాడని అన్నారు. మరో సీనియర్ నాయకులు అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ మల్లయ్య యాదవ్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాను ఆయన వెంట ఉన్నానని, తాను ఇల్లు కట్టుకోవటానికి కూడా కనీసం నువ్వు చేస్తున్న దందాల వలన మట్టి కూడా దొరకక పద్మావతి రెడ్డి గెలిచాక కట్టుకున్నానని అన్నారు. అలాంటి నీవు ఉత్తం దంపతులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చంద్రుడు పై ఉమ్మేసినట్లేనని అన్నారు. గిరిజన నాయకుడు కొట్యా నాయక్ మాట్లాడుతూ మా జాతికి చెందిన సీఐ శంకర్ నాయక్ ను నా బూటు నాకిన వాడని అవమానించినందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని, మల్లయ్య యాదవ్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పాలూరి సత్యనారాయణ,సుందరి వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య ఫయాజ్ అలీ అంబ డికర శ్రీనివాస్, కొండల్ రెడ్డి, పాశం శ్రీనివాసరావు, తెప్పని శ్రీనివాస్,సైదబాబు, సామినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లయ్యయాదవ్ మాటలను తీవ్రంగా ఖండిస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతగిరి మండల కేంద్రంలోనూ మండల పార్టీ అధ్యక్షుడు ముసుగు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, పెండెం వెంకటేశ్వర్లు, పగడాల రామచం ద్రారెడ్డిలు మల్లయ్య యాదవ్మాటలను ఖండించారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల పై అనుచిత వ్యాఖ్యలకుమండల కేంద్రాలలో కాంగ్రెస్ నిరసనలు. తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే బొల్లం వ్యాఖ్యలపై టిడిపి నాయకుల ఖండన



**కోదాడ, మేజర్ న్యూస్:** మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బొల్లం మల్లయ్య యాదవ్ తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రామాపురం గ్రామానికి చెందిన టిడిపి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. సభ్య సమాజం తలదించుకునేలా మల్లయ్య యాదవ్ తన స్థాయిని మరిచి మాట్లాడారని, గతంలో ఏనాడు కూడా ఇటువంటి వ్యాఖ్యలను వినలేదన్నారు. రాజకీయ నాయకుడు అంటే విలువలతో కూడిన మాటలు మాట్లాడాలే కానీ వ్యక్తిగతంగా దూషణలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేమూరి నాగేశ్వరరావు, పుల్లూరి శ్రీనివాసరావు, వేమూరి సురేష్, మీసాల భగత్, ఏర్పుల పాపారావు, పాషా, బ్రహ్మయ్య, అమర గాని కృష్ణ, గూడేపు చిరంజీవి, లింగయ్య, రాజేష్, సోమయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తుమాటి నాగిరెడ్డి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం..



కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమాటి నాగిరెడ్డి ఆధ్వర్యంలో గుడిబండ గ్రామంలో రహదారిపై మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మరో మారు అభివృద్ధి పదార్థాలు మా నాయకులు ఉత్తం పద్మావతి రెడ్డిలపై అనుచితంగా వ్యాఖ్యలు చేస్తే తర్వాత జరిగే పరిణామా లు తీవ్రంగా ఉంటాయని అచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డిఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శవ రాజకీయాలు మానుకోవాలి

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి**



**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, కర్ల రాజేష్ మృతిని అడ్డం పెట్టుకొని శవ రాజకీయాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. పోలీస్ వ్యవస్థపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదని హెచ్చరించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితులను మోసం చేశారని, సీఎం రిలీఫ్ ఫండ్లో అవినీతి జరిగిందని గుర్తు చేశారు. దళిత బంధు పేరుతో దళితులను మభ్యపెట్టిన ఘనత మీ ప్రభుత్వానికే దక్కుతుందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో దళితులకు న్యాయం జరుగుతోందని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు.మంత్రి, ఎమ్మెల్యేలను విమర్శించే స్థాయి మల్లయ్య యాదవ్కు లేదని, ఇకనైనా శవ రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.అనంతరం బస్టాండ్ సెంటర్?లో బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరరావు, బచ్చు అశోక్, సుంకర పిచ్చయ్య, కొమ్ము ఈదరావ్, సామెల్, తక్కెళ్ళపాటి సాయి, సారిక రామయ్య, కాసర్ల వెంకటేశ్వర్లు, విజయ , గన్న నరసింహారావు, జానకి రెడ్డి, ఓరుగంటి రవి, బెజవాడ సీతారాములు, దేవినేని నాగేశ్వరరావు,శెట్టి గిరి, గుండు నాగేశ్వరరావు, అక్కినపల్లి రవి, మేడిపల్లి సతీష్, యూత్ కాంగ్రెస్ సోమపంగ గోపి, పనస విజయ్, లంజపల్లి శ్రీను, మండవ శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా జరగాయి. రథసప్తమి వేడుకల్లో భాగంగా ఉదయం సూర్యప్రభ వాహనంపై యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహుడు భక్తులకు దర్శనమిచ్చాడు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ లక్ష్మీ నరసింహుడిని సూర్యప్రభ వాహనం పై ఆలయ తీరుమాడ వీధుల్లో ఆలయ అర్చకులు ఊరేగించారు. ఆలయ తూర్పు రాజా గోపురం ముందు సూర్యప్రభ వాహనంపై స్వామివారిని అధిష్టింపజేసి చతుర్వేద పారా యణం చేశారు. అర్చకులు రథసప్తమి విశిష్టతను భక్తులకు తెలిపారు. వాహన సేవలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వినోద్ రెడ్డి,ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి,ఆలయ డిప్యూటీ ఈఓ భాస్కర్,ఆలయ అధికా రులు,కాండూరి.వెంకటచార్యులు(ఆలయ ప్రధానార్చకులు) భక్తులు పాల్గొ న్నారు. ఆదివారం రాత్రి ఆలయ మాడ వీధుల్లో బంగారు రథంలో లక్ష్మీ నరసింహుడిని ఊరేగించినారు.

## గుర్రంపోడ్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం..

## అక్కడికక్కడే యువకుడి మృతి



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** దేవరకొండ నుండి నల్లగొండ మార్గంలో ప్రయాణిస్తున్న టీఎస్ 09 జుజు 9972 నంబర్ గల కారు గుర్రంపోడ్ పరిధిలోని శాంతినగర్ వద్ద ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న భారీ చెట్టుకు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో కారు అత్యంత వేగంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఢీకొన్న ధాటికి కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంలో హైదరాబాద్లోని సరూర్ నగర్ ప్రాంతానికి చెందిన యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు తన వ్యక్తిగత పనుల నిమిత్తం దేవరకొండ నుండి నల్గొండ వైపు వెళ్తుండగా ఈ విషాదం చోటుచేసుకుంది. కారులో ఇరుక్కుపోయిన మృతదేహాన్ని వెలికితీయడానికి స్థానికులు మరియు పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. కారు అతివేగంగా ఉండటం వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. రహదారిపై మలుపు వద్ద వాహనం అదుపు తప్పి నేరుగా చెట్టును ఢీకొట్టింది,సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు.

# కర్ల రాజేష్ మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

**అక్రమ నిర్బంధమే రాజేష్ ప్రాణం తీసింది**
**ఆధారాలు చూపిస్తున్నా చర్యలేవి..?**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మౌనం వీడాలి**
**ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**




**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్ః** సూర్యాపేట జిల్లాలో సంచలనం సృష్టించిన కర్ల రాజేష్ మృతి కేవలం పోలీసుల అక్రమ నిర్బంధం వల్లే జరిగిందని, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఆది వారం హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని పద్మశాలి భవ నం లో నిర్వహించిన అఖిలపక్ష నాయకులు సమావేశంలో మాట్లాడుతూ. కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ మృతికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని బాధితుల తరపున నాయకులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై తక్షణమే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి పోలీస్ శాఖ గౌరవాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ఈ కేసు విచారణలో పారదర్శకత ఉండాలంటే, సూర్యాపేట జిల్లాకు చెందిన ఏ ఒక్క పోలీస్ అధికారి (హోంగార్డ్ నుండి ఎస్పీ వరకు) సిట్ బృందంలో ఉండకూడదని వారు డిమాండ్ చేశారు. ఇతర జిల్లాలకు చెందిన నిష్పక్షపాత అధికారులతో విచారణ జరిపించాలని డిజిపిని కోరారు. అలాగే, ప్రభుత్వం బాధ్యత తీసుకొని ఈ ఘటనపై జుడిషియల్ ఎంక్వయిరీ జరిపించాలని డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారని వారు ప్రశ్నించారు. గతంలో టీపీసీసీ అధ్యక్షుడిగా ఆయన ఉన్నప్పుడు, ఆయన గెలుపు కోసం తామంతా ఎంతో కృషి చేశామని గుర్తు చేశారు.గతంలో మరియమ్మ లాకప్ డెత్ జరిగినప్పుడు ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి పోలీసుల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడామని, గవర్నర్, ముఖ్య మంత్రికి లేఖలు కూడా రాశామని పేర్కొన్నారు. అప్పుడు స్పందించిన మంత్రి, ఇప్పుడు తన సొంత జిల్లాలో ఒక యువకుడు మృతి చెందితే ఎందుకు ఖండించడం లేదని మండిపడ్డారు.కుల వివక్షపై ఆరోపణలురాజేష్ మృతికి కారణమైన ప్రధాన నిందితుడు సురేష్ రెడ్డిని కాపాడే ప్రయత్నం జరుగుతోందని వారు ఆరోపించారు. “బీసీ”సామాజిక వర్గానికి చెందిన సీఐని వెంటనే సస్పెండ్ చేసిన అధికారులు, ప్రధాన నిందితుడు ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. అదేవిధంగా, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి కూడా ఈ ఘటనపై ఇప్పటి వరకు స్పందించకపోవడం బాధాకరమన్నారు.సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి.సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి.బాధితులకు ప్రభుత్వం అండగా ఉండి న్యాయం చేయాలి.ఒకవేళ ప్రభుత్వం త్వరితగతిన స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శానంపూడి సైదిరెడ్డి బొబ్బ భాగ్యరెడ్డిబి ఆర్ఎస్ నాయకులు జక్కుల నాగేశ్వరావు బెల్లంకొండ అమర్ గౌడు సిపిఐ సిపిఎం నాయకులు పల్ల వెంకట్ రెడ్డి మురళి, ఎం ఆర్ పీస్, ఏం ఎస్పీ సూర్యాపేట జిల్లా ఇంచార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి, ఏపూరి రాజు హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జీ బచ్చలకూరి ప్రసాద్ ఏం ఆర్ పీస్ పట్టణ అధ్యక్షుడు మంద నాగరాజు, సీనియర్ నాయకులు,చింత్రియాల నాగయ్య, రేడపంగు వెంకటేశ్వర్లు, ఎం జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ చింత్రియాల బాల చంద్రుడు,మంద వెంకటేశ్వర్లు, యడవల్లి చంద్రయ్య, ఇంజమూరి మల్లయ్య,మీసాల శరత్, ఎంఎస్పి గుండె పశీగు బాబు, మండలాల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యాతవకిలరాజయ్య, బకరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని స్థానిక సంస్థల, రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ నుండి పట్టణ పురవిధులగుండా ర్యాలీ నిర్వహించారు.16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ లో జిల్లా అధికారులు,సీనియర్ సిటిజన్స్, ప్రజా ప్రతినిధులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు,ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కునువినియోగించు కోవాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో ఓటర్లు తమకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించినందున, ఈ హక్కును ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ఔన్నత్యం గురించి యువత ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలనిపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్లను, కొత్తగా నమోదైన యువ ఓటర్లను జిల్లా యంత్రాంగం తరపున జ్ఞాపికలు బహూకరించి సత్కరించారు. కొత్త ఓటర్లకు ఎన్నికల గుర్తింపు కార్డు అందజేశారు.ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండాప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సభ్యత్వ నమోదుపై అవగాహన సదస్సు




**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులకు సభ్యత్వ నమోదు కార్యక్రమం అవగాహన సదస్సు గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ, సింగిల్ విండో కార్యాలయంలో సభ్యత్వం ఉన్న ప్రతి రైతు తిరిగి మళ్లీ సభ్యత్వం తీసుకోవాలని తద్వారా ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలు వర్తిస్తాయని మనం చెల్లించిన సభ్యత్వానికి తిరిగి మరల రెండింతలుగా ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రతి రైతు సభ్యత్వం తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే రైతు లకు సంబంధించిన అభివృద్ధి పథకాలను అందుకోవాలని పలు అంశాలు తెలియజేశారు, అనంతరం సీఈఓ జంగారెడ్డి మాట్లాడుతూ సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరు మరణ సభ్యత్వం తీసుకోవాలని పలు అంశాలు తెలియజేశారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మొదటగా తాను సభ్యత్వం తీసుకొని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సిబ్బంది రాములు, రైతులు అంతటి మల్లేశం గౌడ్, ఇప్ప పాండురంగారెడ్డి ,కట్ట దశావతారెడ్డి, కదారి పాపయ్య, నేరటి రమేష్, బైకానీమహేష్, గోగు మహేష్, పాల్గొన్నారు.

## ఓటు హక్కు శక్తివంతమైన ఆయుధం




**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు శక్తివంతమైన ఆయుధమని ఆర్డిఓ శ్రీనివాసులు, తాసిల్దార్ కవిత, ఎస్సై మోహన్ బాబు లు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల తాసిల్దార్ కార్యాలయం నుండి అడ్డ రోడ్డు వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కుగా నమోదు చేసుకోవాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్యంలో నిర్వహించే వివిధ ఎన్నికల్లో తమ ఓటు హక్కు ద్వారా మంచి నాయకులను ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగేందర్, అధికారులు, బిఎల్వోలు పాల్గొన్నారు.

## ఈద్గా ను సందర్శించిన ఎమ్మెల్యే



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**పట్టణ కేంద్రంలోని ముస్లిం మైనార్టీలకు సంబంధించిన ఈద్గా ను ఆదివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించి మౌలిక సదుపాయాలు సిసి రోడ్లు స్తంభాలు వాటర్ సప్లై తదితర సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు అనంతరం ఆయన మైనార్టీ నాయకులతో మాట్లాడుతూ సమస్యలను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాటి కల్లు స్వీకరించిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ఃయాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామంలో గౌడ్ అన్నలు తమ తాటి చెట్ల వద్దకు వెళ్లేందుకు సౌకర్యంగా ఉండేందుకు రోడ్డును మరమ్మతులు చేసిన సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్?, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గౌడ్ అన్నలు ఏర్పాటు చేసిన స్వాగతాన్ని స్వీకరించిన ఆయన, తాటి వనంలో సంప్రదాయ సురా పానకం (కల్లు)ను స్వీకరించారు. అనంతరం గౌడ్ వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సాధకబాధలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రజల జీవనోపాధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొంటూ, గౌడ్ అన్నల సంక్షేమానికి అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గౌడ్ సంఘ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెచప్పుడు సూర్య పేపర్ : బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి

చింతపల్లి, మేజర్ న్యూస్. ప్రజాస్వామ్యంలో పత్రికలది గొప్ప పాత్ర అని, ప్రజల గుండెచప్పుడు సూర్య పేపర్ అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల .వెంకటరెడ్డి అన్నారు. ఈరోజు ఆదివారం స్వగ్రామం గొల్లపల్లి గ్రామంలో నేటి దినపత్రిక సూర్య పత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికిఅధికారులకు తెలియజేయడంలో సూర్యపత్రిక ముందంజలో ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు రథసప్తమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరమేష్ యాదవ్, పార్టీ నాయకులు, గొల్లపల్లి, సమైక్య నగర్ కాలనీ ప్రజలు తదితరులు ఉన్నారు . అదేవిధంగా గొల్లపెల్లి సమైక్య నగర్ శ్రీలక్ష్మి చెన్న కేశవస్వామి ఆలయంలో రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.



# శ్రీ త్రిశక్తి మహా గాయత్రి మందిరానికి రోడ్డు పనులు ప్రారంభం

భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్: ఎంతో శక్తి కలిగిన శ్రీ త్రిశక్తి మహా గాయత్రి మందిరం వరకు, డాల్ఫిన్ హోటల్ ముందు నుండి రోడ్డు వేసే పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు శ్రీ సంతాన నాగేంద్ర స్వామి సహిత త్రిశక్తి మహా గాయత్రి మందిరానికి వరంగల్ హైదరాబాద్ హైవే నుండి రోడ్డుపనులకు అనిల్ కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో మహిమాన్వితమైన శ్రీ త్రిశక్తి మహా గాయత్రి మందిరం, అదే విధంగా ధ్యాన ప్రస్థానం, వరకు రహదారి నిర్మాణానికి, మున్సిపల్ కమిషనర్ సూచనలు తీసుకుని కాంట్రాక్టర్ కుఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అన్నారు ఈ సందర్భంగా, శ్రీ దివ్యజ్ఞాన గురూజీ చే ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా దివ్యజ్ఞాన గురూజీ మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు తీసుకున్న ప్రధాన రహదారి నుండి దేవాలయాల వరకు రహదారి నిర్మాణాలకు ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమని దీనితో భక్తులకు ఇబ్బంది పడకుండా ఈ రెండు దివ్య మందిరాల వరకు సులువుగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. అందుకు శాసనసభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. కొద్ది రోజుల్లోనే పనులు పూర్తి అవుతాయి అనడంలో అతిశయోక్తి లేదని దివ్యజ్ఞాన గురూజీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు చందుపట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భువనగిరి



శాసనసభ్యులను అడిగిందే తడవుగా శ్రీ త్రిశక్తి, మహా గాయత్రి మందిరానికి, ధ్యాన ప్రస్థానానికి రహదారి నిర్మాణం కొరకు వెంటనే ఆదేశాలు జారీ చేసి నిర్మా ణ పనులు చేపట్టడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ కే రాధాకృష్ణమూర్తి, సభ్యులు భాస్కరరావు, జయంతి, దివ్యజ్ఞాన గురూజీ శారద, ఆకవరం రమేష్, పాదరాజు శ్యామ్, పాలెం కిషన్ రావు, సిహెచ్ రాజేశ్వరరావు, సిహెచ్ విశ్వేశ్వరరావు, తంగళ్ళపల్లి రవికుమార్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తీ, కూర వెంకటేష్, కూకడుగు సోమయ్య, పోతంశెట్టి మంజుల వెంకటేష్, కమిషనర్ రాజలింగం పాల్గొన్నారు.

## భక్త మార్కండేయునికి మాజీ ఎమ్మెల్యే పూజలు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లారామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు/శ్రీ భద్రావతి భావనాఋషి కళ్యాణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరి పైన భక్త మార్కండేయ బద్రావతి దేవత ఆశీస్సులు ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని భక్తి మార్గము ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం అని సన్మార్గంలో మానవుడు పయనించే విధంగా ఉంటుందని పలు అంశాలు తెలియజేశారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనది




**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదిఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు నాగార్జున, బాలరాజులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాధవ రాయిని గూడెం, మర్రిగూడ గ్రామాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం -1,2 ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం నాలుగవ రోజు కొనసాగింది. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఓటు యొక్క ప్రాధాన్యతను ఎన్ఎస్ఎస్ అధికారులు,వాలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు హక్కు కలిగి ఉండటం ద్వారా ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులను ఎన్నుకో వచ్చు అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పలివెలలో తెలుగు ఉపాధ్యాయుని వెంటనే నియమించాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:**మండలంలోని పలివెల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుని వెంటనే నియమించాలని బీసీ యువ జన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. గత నవంబర్ 2025 నుండి ఇప్పటి వరకు తెలుగు టీచర్ లేక పోవడం చాలా బాధాకరమన్నారు. మూడు నెలల నుండి విద్యార్థులకు తెలుగు టీచర్ లేకపోవడం వలన ఎంతో ఇబ్బందులకు మనోవేదనకు గురవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. బోర్డు ఎగ్జామ్స్ దగ్గర పడుతున్నందున ఇంతవరకు టీచర్ ను నియమించకపోవడం వలన విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందనీ మండి పడ్డారు. పదవ తరగతి విద్యార్థులకు మార్చి నెలలో ఎగ్జామ్స్ దగ్గర పడుతున్నందున చాలా ఇబ్బందులకు గురవుతున్నారనీ, వెంటనే తెలుగు టీచర్ ని నియమించాలని కోరారు.లేని పక్షంలో డిఈఓ, ఎంఈఓ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ ఓ సెక్యులర్ పార్టీ
## ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**సూర్యాపేట , మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన నాటి నుండి ముస్లింల సంక్షేమాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తోందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓ సెక్యులర్ పార్టీ అని,మన పార్టీ మైనారిటీలకు పెద్దపీట వేస్తోందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారని,ఈ అభివృద్ధినే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అంతేగాక మైనారిలంతా ఏకతాటిపై ఉండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా 34 వ వార్డులోని మాజీ కౌన్సిలర్ యూసఫ్ తో పాటు సుమారు 50 మంది కార్యకర్తలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ ల సమక్షంలో పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ ఆధ్వర్యంలో చేరగా సర్వోత్తమ్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్,సాజిద్ నీడ్స్,ఖాజా యూసుఫుద్దీన్, ఖమ్రుద్దీన్,ఇమానుద్దీన్, శంసోద్దీన్,ఇమ్రాన్, అంతయ్య, అబ్దుల్లా,అహ్మద్,బాబర్,మీరా సాహెబ్ తదితరులు ఉన్నారు.

## సూర్యనారాయణునికి ప్రత్యేక పూజలు



అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్రంలోనే అతి ప్రాచీనమైన, మిర్యాలగూడ నియోజకవర్గ పరిధి లోని అడవిదేవులపల్లి బౌద్ధమగుళ్ల వద్ద వెలసిన శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయాన్ని దర్శించుకొని పవిత్ర కృష్ణా నదిలో ప్రాతఃకాలంలో స్నానం ఆచరించి,సూర్యభగవానునికి అర్ఘ్యాన్ని సమర్పించి,శ్రీ సూర్యనారాయణ స్వామివారి అభిషేక మహోత్సవంలో పాల్గొని సకల జగత్తుకుశక్తి, ఆరోగ్యం, తేజస్సు, ఆయు రారోగ్యాలు ప్రసాదించాలని హృదయపూర్వకంగా ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అడవిదేవులపల్లి మండల నాయకులు, స్థానిక గ్రామస్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వరికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ 4వ వార్డు మెంబర్ బల్లూరి నరేష్ రెడ్డి తల్లి ఇటీవల మరణించారు ఆదివారం దశదినకర్మ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని రాజేశ్వరి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి నాయకులు బత్తిని సహదేవ్ గరిసె రవి కాసుల వెంకన్న చిలుగూరి సత్తిరెడ్డి కొండూరు భాస్కర్ పోలేపాక జానకి రాములు వార్డు మెంబర్ బత్తిని నాగేష్ బత్తిని వరుణ్ ఆదిమూలం సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్లో రాణించి కోదాడకు పేరు తేవాలి



**కోదాడ, మేజర్ న్యూస్:** క్రీడాకారులు క్రికెట్లో రాణించి కోదాడ పట్టణానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ లో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగ అభివృద్ధి కి పెద్ద పీట వేస్తుందన్నారు.మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి ల సహకారం తో క్రీడా రంగ అభివృద్ధికి కృషి చేస్తాన్నారు.క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని, క్రీడా స్ఫూర్తితో క్రీడలు నిర్వహించుకోవాలన్నారు. క్రీడలకు తన వంతు సహకారం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావెళ్ల కృష్ణా రావు, పిల్లుట్ల శ్రీనివాస్, కొట్యా నాయక్ స్థానిక నాయకులు, క్రీడా కారులు ఉన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తిని అలవరచుకోవాలి




**ఆలేరు,మేజర్ న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆర్మీ అధికారులు నాయబ్ సుబేదార్ మగ్గం మారుతి,మూర్తి,ఉమేశ్ పిలుపునిచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో, ఆలేరు, పోచన్నపేట,దేవరుప్పుల ఉన్నత పాఠశాలల కాడెట్లకు 10వ ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్సీసీ 'ఏ' సర్టిఫికెట్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్సీసీ ద్వారా క్రమశిక్షణ,జాతీయ సమైక్యత,నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాట అవుతుందని పేర్కొన్నారు.ఎన్సీసీ అధికారి దూడల వెంకటేశ్ మాట్లాడుతూ ఎన్సీసీ శిక్షణతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని,దేశం కోసం సేవ చేయాలనే భావన విద్యార్థుల్లో ఏర్పడుతుందని అన్నారు.ఈ పరీక్షల్లో రాత,శారీరక పరీక్షలు నిర్వహించగా,రాత పరీక్షల్లో డ్రిల్,పరేడ్,వెపన్ ట్రైనింగ్,మ్యాప్ రీడింగ్,జాతీయ సమైక్యత తదితర అంశాలు ఉన్నాయి.శారీరక పరీక్షల్లో 99 మంది కాడెట్ల సామర్థ్యాన్ని పరీక్షించారు.ఈ కార్యక్రమం ప్రెసైడింగ్ ఆఫీసర్ దూడల వెంకటేశ్,ఫస్ట్ ఆఫీసర్ బాలారెడ్డి,థర్డ్ ఆఫీసర్ కృష్ణ,సిటీవో నాగేందర్ ఆధ్వర్యంలో జరిగింది.10వ తెలంగాణ ఎన్సీసీ బెటాలియన్ అధికారులు,సీనియర్ కాడెట్లు వినయ్, మనోజ్, శ్రీరామ్ ,శ్రీశాంత్, భరత్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పేట మున్సిపల్ పీఠంపై డాక్టర్ ఊర దంపతుల గురి

## పేదల వైద్యుడిగా గుర్తింపు
## ఉండ్రుగొండ నరసింహస్వామి ఆలయ చైర్మన్ గా సేవలు
## ప్రజా,ఆధ్యాత్మిక సేవల్లో ముందుకుపోతున్న దంపతులు

**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ రేసులో ప్రముఖ వైద్యులు, ఉండ్రుగొండ గిరిదుర్గం చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్,న్యాయ వాది గాయత్రి యాదవులు ఉన్నారు. డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ గత 30 సంవత్సరాలకు పైగా సూర్యాపేట పట్టణంలో వైద్య సేవలు అందించడంలో ఆయనకు ఆయనే సాటి. సూర్యాపేట పట్టణంలో కాకుండా రాష్ట్రంలోనే వైద్యరంగంలో తనకంటూ ఒక ముద్రని వేసుకున్నారు. జిల్లా కేంద్రంతో పాటు సూర్యాపేట నియోజకవర్గం లోని నకిరేకల్, కోదాడ , హుజూర్నగర్ ,తుంగతుర్తి ప్రాంతాల్లో డాక్టర్ పేరు తెలియని వారు లేరు.

**తెలుగుదేశం లో ఎనలేని సేవలు..**

డాక్టర్ దంపతులు ముందుగా తెలుగుదేశం పార్టీలో కొన్నేళ్లపాటు ప్రజాప్రతినిధులుగా ఉండి ప్రజలకు ఎంతోసేవ చేశారు. అప్పట్లో పార్టీనివీడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముందుండి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఆ తరుణంలో యువకులు విద్యార్థుల ఆత్మ బలిదానాలకు చలించిపోయి పార్టీని టిఆర్ఎస్ పార్టీలో కొనసాగారు. గత కొన్నేళ్లుగా బిఆర్ఎస్‌కు దూరంగా ఉంటూ వచ్చారు. కాంగ్రెస్‌పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. అప్పటి నుంచి కాంగ్రెస్‌పార్టీలో చురుగ్గా పనిచేస్తూ ముందుకు సాగుతున్నారు. ఎలాగైనా ఈసారి మున్సిపల్ చైర్మన్ జనరల్ కావడం తో సూర్యాపేట మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునేందుకు ఇరు పార్టీల్లో ఉన్న నేతల తో పాటుగా బరిలో నిలిచే వారితో సైతం పావులు కదుపుతున్నారు. డాక్టర్ ఊర దంపతుల పేరు వినగానే అట్టడుగు అనగారిన వర్గాల ప్రజలు కూడా ఆయన వైపే మొగ్గు చూపుతున్నారు. సామాన్య ప్రజలే కాదు పార్టీ లకు అతీతంగా ఆయన వైపే ఉన్నట్లు సమాచారం. ఇతర పార్టీల్లో వారు సైతం డాక్టర్ దంపతుల వైపే ఉన్నట్లు తెలుస్తుంది .

**జనం మెచ్చిన వైద్యుడిగా గుర్తింపు..**

జిల్లా కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం రామ్మూర్తి యాదవ్ జనం మెచ్చిన వైద్యుడిగా పేరు సంపాదించారు . ఆయన హస్తవాసి ఎందరికో ప్రాణాలు పోసింది. డాక్టర్‌వద్ద ఎలాంటి క్రిటికల్ కేసులు అయినా వైద్యాన్ని సైతం ఇక్కడే చేసి ఎందరో ప్రాణాలను కాపాడిన దేవుడిగా నిలిచారు. ఇంత కార్పొరేట్ వ్యవస్థలో కూడా అందరికీ అందుబాటులో వైద్యం అందిస్తూ ముందుకు సాగుతున్నారు .




**ప్రజాసేవలో ముందుకు..**

గత డాక్టర్ ఊర దంపతులు ప్రజాసేవలో ముందుకు సాగుతున్నారు. డాక్టర్ సతీమణి న్యాయ వాది గాయత్రి గతంలో వార్డు కౌన్సిలర్ గా గెలుపొంది ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రజల మధ్య ఉంటూ సేవలు చేసి ముందుకు సాగుతున్నారు . డాక్టర్ రామ్మూర్తి గిరిదుర్గం చైర్మన్గా బాధ్యతలు చేపట్టి ఆలయ అభివృద్ధి తోపాటు పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకుసాగుతున్నారు. సేవా కార్యక్రమాలతో పాటుగా ఆధ్యాత్మిక కార్యకమాల్లో ముందుండి యువతను ఆకట్టుకుంటున్నారు.

# ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయనున్నాం

## సర్పంచ్ వేమూరి సత్యనారాయణ

**మునగాల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ, కోదండ రామస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కంటి శస్త్రచికిత్స శిబిరం లో. 250 మంది హాజరై వారిలో 100 మంది కంటి శస్త్ర చికిత్స అవసరమని వారిని లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి నందు మంగళ వారము, బుధవారం ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు నిర్వాహకులు, గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ తెలియజేశారు. ఆయన మాట్లా డుతూ ప్రజల ఆరోగ్యమే గ్రామ అభివృద్ధి అని అన్నారు భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో. నిరంతరం కొనసాగిస్తానని. వారికి అవసరమైన సహకారం అందిస్తూ. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం. స్వచ్ఛంద సంస్థల. సహకారం తీసుకుంటామని అన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ సుబ్బారావు ప్రారంభించారు, స్వచ్ఛంద సంస్థల శస్త్ర చికిత్స శిబిరాలు ప్రజలకు అందుబాటులో ఉండడం వారికి సర్జరీలు ఉచితంగా చేయించడం అభినందించ తగ్గ కార్యక్రమం అని ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడు ప్రతి ఒక్కరూ అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని వేల రూపాయలు ఖర్చుతో కూడుకున్న ఆపరేషన్లను లయన్స్ క్లబ్ వారు ఉచితంగా నిర్వహించడం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకుల్ని అభినందించారు. గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ. గ్రామ అభివృద్ధితోపాటు ప్రజల ఆరోగ్యం కోసం స్వచ్ఛంద సంస్థలను కలుపు



కొని ప్రజలకు అవసరమైన సేవలు అందించడం శుభపరిణామం అని అన్నారు, ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి వేమూరి సత్యనారాయణ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్టకొమ్ము గూడెం సర్పంచ్ వేమూరి సతీష్. ఆర్లెగూడెం సర్పంచ్ గొర్రె సమత నాగరాజు. నర్సింహా పురం గ్రామ ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్. పాలక వర్గ సభ్యులు. లయన్స్ క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్ ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ కంటి నిర్వాహకులు స్వాతి. సిబ్బంది మరియు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ నీలా సత్యనారాయణ. ప్రధాన కార్యదర్శి. చారు గండ్ల .ప్రవీణ రాజశేఖర్ ఓరుగంటి కిట్టు యాదా సుధాకర్ వంగవీటి రంగారావు కొండ్లె రవి కుమార్ బొగ్గారపు రామ్మూర్తి పైడిమర్రి సుధాకర్ చీదళ్ల హనుమంతరావు పత్తి నరేందర్ దేవరశెట్టి శంకర్రావు. గ్రామపంచాయతీ సిబ్బంది. గ్రామ పెద్దలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని మెహర్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట నరసింహ్మా శనివారము అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామ సర్పంచ్ సిలువేరు లక్ష్మయ్య వారి పార్దేవ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.5000 ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరితోపాటు ఉప సర్పంచ్ కేసారం పూజిత సంపత్ రెడ్డి , వార్డు సభ్యులు మరియు తదితరులు ఉన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో ఆదివారం నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చేయడమే ప్రభుత్వ దేయమని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దంతూరి యాదమ్మ అంజనేయులు గౌడ్ మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కూసంగి రాములు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన కల్పించడమే ఫౌండేషన్ లక్ష్యం




**మునుగోడు,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఉత్సాహభరితమైన వాతావరణం కల్పించాలనేది ఫౌండేషన్ లక్ష్యం అని నిర్విఘ్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోలుగురి ముకేష్ అన్నారు. ఆదివారం మునుగోడు మండలం రత్తిపల్లి గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అభివృద్ధిలో భాగంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల భవనానికి పూర్తిస్థాయిలో రంగులు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగున పడిపోతున్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గాదె జగదీశ్, గాదె రాజు, బోలుగురి రాకేష్, బొడ్డుపల్లి రాజు పాల్గొన్నారు.

## జనగం గ్రామంలో పులి దాడి.. దూడ మృతి

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగం గ్రామ పరిధిలోని వ్యవసాయ బావి వద్ద పులి సంచారం కలకలం రేపింది. ఈ ఘటనలో పులి దాడి చేసి ఓ దూడను చంపి రక్తం పీల్చివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత రైతును ఎమ్మెల్యే ఓదార్చి, ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అటవీ శాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాప్ కెమెరాల సహాయంతో, డ్రోన్ కెమెరాల సహాయం తో, ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి గుర్తించాలని తెలిపారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, పశువులను రాత్రి వేళల్లో సురక్షితంగా ఉంచుకోవాలని సూచించారు. చీకటి పడే లోపు గ్రామంలో కి రైతులు చేరుకోవాలన్నారు. పులి సంచారం నేపథ్యంలో గ్రామంలో భయాందోళనలు నెలకొనగా, అటవీ శాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఐద్వా బహిరంగ సభకు తరలిన మహిళలు



**చిట్యాల,మేజర్ న్యూస్:** హైదరాబాద్ లో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14 వ మహా సభల సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు అని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. చిట్యాల మున్సిపల్ పరిధిలోని మహిళలు, విద్యార్థినీ లు రాజకీయాలకు అతీతంగా పాల్గొంటున్నారు అని అన్నారు. ఆదివారం బహిరంగ సభతో పాటు,26 నుండి 28 వ తేదీ వరకు వివిధ రాష్ట్రాల మహిళా ప్రతినిధులతో మహాసభ జరుపనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, ఆందోళన కార్యక్రమాలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రుద్రారపు పార్వతమ్మ, మేడి సుగుణమ్మ, బూరుగు కృష్ణ వేణి, కడగంచి అండాలు,బొడ్డు లక్ష్మి,లడే విజయలక్ష్మి మేడి శోభ,జనపాల జ్యోతి,బద్దుల మమత,జిట్ట రమాదేవి, ఇందిరా, ఐతరాజు యాదమ్మ,పి అండాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు పరిష్కారం చూపిన వారికే మా ఓటు






### ఆలేరు పట్టణంలో సమస్యలతో అల్లాడుతున్న ప్రజలు.
### ఒక వైపు టికెట్ల కోసం నాయకుల మంతనాల
### మరో వైపు సమస్యలపై స్పష్టత కోరుతున్న ప్రజలు

**ఆలేరు,మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.అభివృద్ధి హామీలు కాదు, రోజూ ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలే ఈసారి ఎన్నికల ప్రధాన ఎజెండాగా మారాయి.కోతుల బెడద,దోమల సమస్య, పందుల దాడులు,వీధి కుక్కల భయం,చెత్త నిర్వహణ వైఫల్యం,రోడ్ల దుస్థితి,పన్నులు వసూలు చేసినా అభివృద్ధి లేకపోవడం వంటి అంశాలపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**కోతుల బెడద:** మున్సిపాలిటీ పరిధిలో కోతుల సంఖ్య నియంత్రణ లేకుండా పెరిగిపోయింది.ఇళ్లలోకి చొరబడి ఆహారం ఎత్తుకెళ్లడం,రోడ్ల పై ఉన్న పండ్ల వ్యాపారుల వద్ద పండ్లను ఎత్తుకెళ్లడం, కిరాణా దుకాణాలలో సామాన్లు ఎత్తుకెళ్లడం, పిల్లలను భయపెట్టడం,వృద్ధులపై దాడులు చేయడం వంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు.కొన్ని కాలనీల్లో పిల్లలు స్కూల్?కు వెళ్లేందుకు కూడా భయపడే పరిస్థితి నెలకొంది.ఈ సమస్యపై ఇప్పటి వరకు అధికారులు గానీ,ప్రజాప్రతినిధులు గానీ గట్టి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.“కోతుల సమస్యను పూర్తిగా నివారించిన వారికే మా ఓటు.” ఈ నినాదం ఇప్పుడు కొన్ని వార్డుల్లో బహిరంగంగా వినిపిస్తోంది.ఇది ప్రజల స్పష్టమైన తీర్మానంగా మారింది.

**దోమల, పందుల, వీధికుక్కల బెడద..**

ఆలేరు పట్టణంలో దోమల బెడద తీవ్రంగా పెరిగిపోయింది.డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల భయం ప్రజలను వెంటాడుతోంది.సరైన ఫాగింగ్ జరగకపోవడం,డ్రైనేజీ వ్యవస్థ దుర్వినియోగం,చెత్త పేరుకుపోవడం వల్ల దోమల ఉత్పత్తి పెరుగుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మున్సిపాలిటీ పరిధిలో పందులను రోడ్లపై వదిలేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు.రోడ్లపై తిరుగుతూ ట్రాఫిక్ ప్రమాదాలకు కారణ మవుతున్నాయి.రైతుల పంటలకు నష్టం కలిగిస్తున్నాయి.కొన్ని చోట్ల ప్రజలపై దాడులు చేసిన ఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు వాపోతున్నారు. వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందని ప్రజలు చెబుతున్నారు.ప్రత్యేకంగా రాత్రి వేళ పిల్లలు,మహిళలు,వృద్ధులు రోడ్లపై నడవడానికి భయపడుతున్నారు.కొన్ని చోట్ల కుక్కల దాడుల వల్ల గాయాలు అయిన ఘటనలు కూడా ఉన్నాయని సమాచారం.కుక్కల నియంత్రణ,స్టెరిలైజేషన్, సంరక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**చెత్త నిర్వహణ వైఫల్యం..**

మున్సిపాలిటీలో చెత్త నిర్వహణ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు.అన్ని వార్డుల్లో చెత్త వాహనాలు రావడం లేదు,చెత్త సకాలంలో సేకరించ డంలేదు సరైన డంప్ యార్డు లేదు,చెత్త సేకరణకు నియమించిన ప్రైవేట్ వ్యక్తులు చెత్తను వాగుల్లోపడేస్తున్నారు.దీంతో పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోందని ప్రజలు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.

**పన్నులు వసూలు చేస్తున్నా కనిపించని అభివృద్ధి..**

ప్రజల నుంచి ఆస్తి పన్నులు,ఇతర పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ:అన్ని వార్డుల్లో రోడ్లు సక్రమంగా లేవు,డ్రైనేజీ సమస్యలు అలాగే ఉన్నాయి,వీధి దీపాలు పనిచేయడం లేదు,మౌలిక వసతుల లోపం కొనసాగుతోంది.ఇలాంటి పరిస్థితుల్లో పన్నులు ఎందుకు చెల్లించాలి అనే ప్రశ్న ప్రజల్లో ఉత్పన్నమవుతోంది.

**ప్రజల నోట వినిపిస్తున్న మాట ఒకటే...**

“ఎన్నికల సమయంలో హామీలు కాదు...మా సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలి.” ఈసారి అభ్యర్థుల మాటలు కాదు వారి సమస్యలపై చూపే స్పష్టమైన ప్రణాళిక,కార్యాచరణే ప్రజల తీర్పును నిర్ణయించనుంది.

**ఎన్నికల వేడి..**

ఒక వైపు రాజకీయ నాయకులు కౌన్సిలర్ టికెట్ల కోసం మంతనాలు సాగిస్తుండగా,మరో వైపు ప్రజలు మాత్రం పూర్తి అవగాహనతో “మా సమస్యలు తీర్చిన వారికే మా ఓటు” అంటూ స్పష్టమైన అభిప్రాయంతో ఉన్నారు.ఆలేరు మున్సిపాలిటీలో ప్రజల మూడ్ పూర్తిగా మారింది.కోతులు, దోమలు, పందులు, కుక్కలు, చెత్త, రోడ్లు వంటి సమస్యలకు నిజంగా పరిష్కారం చూపే అభ్యర్థికే ఓటు వేయాలని ప్రజలు నిర్ణయించుకుంటున్నారు.ఈసారి ఎన్నికల్లో అభివృద్ధి హామీలు కాదు...ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా మారాయి.ఇప్పుడు అందరూ ఎదురుచూస్తున్న ప్రశ్న ఒక్కటే:.ఏం జరగబోతుందో చూడాలి.

## మన ఊరు మన పరిశుభ్రత కార్యక్రమం



**చిట్యాల,మేజర్ న్యూస్:** మన ఊరు ,మన పరిశుభ్రత ఇది మన అందరి బాధ్యత అనే నినాదంతో మండలం లోని చిన్నకాపర్తి గ్రామంలో ఆదివారం గ్రామపంచాయితీ ప్రక్కన ఉన్న గ్రౌండ్ పరిశుభ్రం చేశారు. 8 వార్డ్ జ్వాలాయుత కామ్యూనిటీ హల్ వద్ద, మెయిన్ రోడ్, బడి ప్రాంగణంలో,గుడి ముందు భాగం శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ మాట్లాడుతూ గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయితీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా అందరూ పని చేయాలనీ, ప్లాస్టిక్‌ని నిషేదించాలని, బహిరంగ ప్రదేశాలల్లో చెత్త వేయడం కానీ,, మద్యం సేవించడం నిషేధించాలని అన్నారు, నిబంధనలు పాటించని వారికి గ్రామ పంచాయితీ నుండి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లకొండ లావణ్య రఘు, వార్డ్ మెంబర్లు పాకాల నర్సింహా, రొండి నర్సింహ వలిగొండ కవిత సత్యనారాయణ , పల్లపు పరమేశ్వరి ప్రశాంత్ , రుద్రారపు లక్ష్మణ్, పాల్గొన్నారు.

## గ్రామ సుందరీకరణతో పాటు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం



**మునుగోడు,మేజర్ న్యూస్:** గ్రామ సుందరీకరణతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని మండలంలోని కొంపల్లి గ్రామ సర్పంచ్ జీడీమడ్ల నిర్మల దశరథ ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి లు అన్నారు.ఆదివారం నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో కొంపల్లి గ్రామంలోని అంగడిసంత ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా విపరీతంగా పెరిగిన కంపచెట్లను తొలగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జీడిమడ్ల నరేష్, జాల నర్సింహ, జీడిమడ్ల మౌనిక, సూర శ్రీశైలం, బోయపర్తి ప్రసాద్, సూర సురేష్, గోలి పార్వతి పంచాయతీ కార్యదర్శి ఉప్పునూతల స్వామి, గ్రామ పెద్దలు భీముడు మల్లేష్, జీడిమడ్ల దశరథ, దాము నర్సింహ, సంకు శంకర్, జీడిమడ్ల సురేష్, మొగుదాల పెంటయ్య, సూర శంకర్, జూకంటి శ్రీశైలం, మొగుదాల యాదయ్య, జీడిమడ్ల వెంకటయ్య, మొగుదాల శేఖర్, ఎడ్ల ఐలయ్య, జాల రాములు, మాదరగోని చంటి, వీరమల్ల అంజయ్య, అన్యాలపు అలివేలు, ఎడ్ల మహేష్, తిరుగుళ్ళ శ్రీను తది తరులు పాల్గొన్నారు.

## చెరువుగట్టులో వేముల వీరేశం ప్రత్యేక పూజలు



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** ప్రముఖ ప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామ లింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన గణపతి పూజా కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామివారిని దర్శించుకుని, నియోజకవర్గ ప్రజలందరికీ సుఖసంతోషాలు ఆరోగ్యం, శాంతి సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. బ్రహ్మోత్సవాలు భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పెంపొందించే మహత్తర కార్యక్రమాన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, ఆలయ చైర్మన్ వారాల రమేష్, ఆలయ ఈవో సాల్వాది మోహన్ బాబు,సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, ఉప సర్పంచ్ జలంధర్ రెడ్డి, గడుసు శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ఎస్సై పందిరి విష్ణు మూర్తి, శీను బాబు, పుల్లెంల అచ్చాలు గౌడ్, డైరెక్టర్లు ప్రజ్ఞా పురం సత్యనారాయణ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల దినోత్సవ సందర్భంగా భారీ ర్యాలీ




**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మండల కేంద్రంలో 16వ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అని, దేశ భవిష్యత్తుకు, సమాజ మార్పు బలమైన ఆయుధమని అన్నారు. ప్రతి పౌరుడు దేశ భవిష్యత్తు నిర్మాణంలో ఓటు హక్కు వినియోగించుకుని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ తరుణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

